డాక్టర్ జి. సమరం

# సెక్స్ సైన్స్



For Loving Hearts

# సెక్స్ సైన్స్

*For Loving Hearts*



✍

డాక్టర్ జి.సమరం

వెల. రూ. **200-00**

# సెక్స్ సైన్స్ గురించి...

1974 ఈనాడు దినపత్రిక ప్రారంభం నుండి "సెక్స్ సైన్స్" వ్యాస పరంపర మొదలైంది. లైంగిక విజ్ఞాన అవశ్యకతని గుర్తించిన ఈనాడు దినపత్రిక సంపాదకులు శ్రీ రామోజీరావుగారు నన్ను వెన్నుతట్టి ప్రోత్సహించారు. ఆనాడు పత్రికా రంగంలో సంచలనాన్ని సృష్టించిన ఈ సెక్స్‌సైన్స్ అశేష పాఠకుల నుండి ఆదరణ పొందగా, ఒక దిన పత్రికలో లైంగిక విజ్ఞానం ఏమిటిని మరికొందరి నుండి విమర్శలు విస్తృతంగా వచ్చాయి. అయినప్పటికీ లైంగిక విజ్ఞానం లేక అపోహలతో, అజ్ఞానంతో బ్రతుకలని బండలు చేసుకుంటున్న అనేకమంది యువతీ యువకులని, కుటుంబాలని దృష్టిలో పెట్టుకుని శ్రీ రామోజీరావుగారు ధృఢ సంకల్పంతో సెక్స్ సైన్స్‌ని కొనసాగించారు. ఈనాడులో నేను ప్రారంభించిన సెక్స్ సైన్స్ ఒక ఉద్యమంగా, నిరాఘాటంగా 5 సం॥లు పాటు కొనసాగింది. 1976లో సెక్స్ సైన్స్ మొదటి భాగం వెలువడింది. ఆ తర్వాత వచ్చిన వ్యాసపరం పరతో మొత్తం అయిదు భాగాలు వెలువడ్డాయి. ఈ పుస్తకాలకి అశేష పాఠకుల నుంచి విశేష స్పందన కనబడింది. ఎన్నో నిందలు, అవహేళనలు, వ్యతిరేకలతో ప్రారంభమైన సెక్స్ సైన్స్ నిదానంగా అందరికీ ప్రీతిప్రాయమైంది. వివాహ సమయాల్లో ఒక ముఖ్యమైన బహుమతిగా "సెక్స్ సైన్స్" గ్రంథాలని దంపతులకి ఇవ్వడం ఒక ఆనవాయితీ అయింది. అలాగే సెక్స్ విజ్ఞానం ప్రాధాన్యతను గుర్తించిన హైస్కూలు ప్రధానోపాధ్యాయులు, కాలేజి ప్రిన్సిపాల్ ఎందరో వారి విద్యార్థులకి జీవితంలో ఎల్లప్పటికీ దగ్గర ఉంచుకునే

బహుమతిగా ఈ పుస్తకాన్ని బహూకరించారు. ఆ తర్వాత లైంగిక విజ్ఞానానికి సంబంధించిన వ్యాస పరంపర 5 సం॥ల పాటు "దాంపత్య దీపిక" పేరిట ఆంధ్రజ్యోతి వీక్లీలో కొనసాగింది. అటుపైన 'స్వాతి' వీక్లీలో 'సుఖసంసారం' శీర్షిక 18 సం॥లుగా నిరాఘాటంగా కొనసాగుతోంది. 'మా' టి.వి.లో లైంగిక విజ్ఞానంపై 'సమరం సమయం' కార్యక్రమం సంవత్సరంన్నర కాలంగా కొనసాగుతూ అశేష ప్రేక్షకుల ఆదరాభిమానాలని పొందినది.

గత 30 సం॥లుగా లైంగిక విజ్ఞానంపై ప్రచురించిన సెక్స్ సైన్స్ అనేక పునర్ముద్రణలతో ఆంధ్రద్రేశంలో కొన్ని వేలాది కుటుంబాల జీవితాలతో అనుబంధం నెలకొల్పుకుంది. ఈనాడు ప్రతి ఒక్కరు లైంగిక విజ్ఞాన ప్రాధాన్యతని గుర్తించారు. ఎన్నో పునర్ముద్రణలు పొందిన సెక్స్ సైన్స్ అయిదు భాగాలని నూతన మార్పు, చేర్పులతో ఒకే పుస్తకంగా ఇప్పుడు తీసుకురాబడింది. ఈ విధంగా క్రోడీకరించిన ఈ సెక్స్ సైన్స్ పుస్తకం, పాఠకుల ఆదరాభిమానాలని ముందు ముందు కూడా పొందగలదనీ, ఎందరో యువతీ యువకుల జీవితాల్లో సుఖసంతోషాలని కలిగించగలదనీ ఆశిస్తున్నాను.

అశేష పాఠకుల ఆదరాభిమానాలకి మరోసారి ధన్యవాదాలు అర్పిస్తూ...

మీ

సమరం

# విషయసూచిక

**జననేంద్రియాల విజ్ఞానము** **11-125**

1. సెక్స్ విజ్ఞానము అవసరమా?
2. జననేంద్రియాలు
3. సెక్స్ హార్మోన్లు
4. కామము- కామగ్రంథుల పాత్ర
5. యుక్తవయస్సు - మొటిమలు
6. గెడ్డాలూ- మీసాలూ వళ్ళంతా రోమాలూ
7. వృషణాలు - సమస్యలు
8. వక్షోజాలు
9. కన్నెపొర
10. రజస్వల
11. శోభనం
12. దాంపత్య సౌఖ్యం - రతి
13. రతిలో సుఖప్రాప్తి
14. రతిలో తృప్తి
15. రతిలో బాధలు - పరిష్కారాలు
16. జడత్వంగల స్త్రీలు
17. రతిలో పరిమితులు
18. అనారోగ్య సమయాలలో రతి నిషేధమా?
19. కామం - సామర్థ్యం
20. వీర్యం - విలువలు

**పురుషుల లైంగిక విజ్ఞానం** **126-239**

1. స్వప్న స్థలనాలు - బలహీనతలు
2. శీఘ్రస్కలనాన్ని జయించడం
3. పురుషాంగ పరిమాణం
4. హస్తప్రయోగం
5. పుంసత్వమే మగసిరి
6. నపుంసకత్వం
7. అంగస్తంభన వైఫల్యాలు
8. బ్రహ్మచర్యం ఆరోగ్యాన్ని ఆయుష్షుని పెంచుతుందా?
9. సుఖవ్యాధులు - గనేరియా
10. సుఖవ్యాధులు - సిఫిలిస్
11. తెలియని సుఖవ్యాధులు
12. సుఖవ్యాధుల నిర్ధారణ
13. లైంగిక వ్యాధులు - మందులు
14. ఎయిడ్స్
15. వివాహ సమస్యలు

**స్త్రీల లైంగిక విజ్ఞానం** **240-383**

1. స్త్రీల జననేంద్రియాల సమస్యలు
2. స్త్రీలలో స్వయంతృప్తి - పద్ధతులు
3. మేనరికాలు
4. వంశపారంపర్య వ్యాధులు

5. బహిష్టు

6. బహిష్టులను వాయిదా వేయడం

7. తెల్లబట్టవ్యాధి

8. వంధ్యత్వం

9. సెక్స్- గర్భధారణ సమయం

10. సంయోగం - గర్భవతి కావడం

11. వీర్యకణాలు - పిండోత్పత్తి

12. స్త్రీ గర్భవతి అయినదీ కానిదీ తెలుసుకోవడం

13. వేవిళ్ళు

14. స్త్రీ పురుష తేడా ఎలా యేర్పడుతుంది?

15. కాన్పుకు ముందూ- తరువాత సంయోగం

16. గర్భస్రావాలు

17. అక్రమ గర్భస్రావాలు

18. వీర్యం- గర్భస్థ పిండం

19. బిడ్డలకి పాలిస్తున్న కాలంలో సంయోగం

20. కాన్పులైన స్త్రీలలో గర్భాశయ కంఠం వద్ద పుండు

21. ఉమ్మనీరు- విశేషాలు

22. గర్భిణీ స్త్రీ ప్రసవించే తారీఖు తెలుసుకోవడం

23. గర్భిణీ స్త్రీలు - విశేషాలు

24. గ్రహణాల ప్రభావం గర్భిణి స్త్రీలపై వుంటుందా?

25. కవల పిల్లలు

26. గర్భవతి - పాల ఉత్పత్తి సమయం

## సెక్స్ సైకాలజీ 384 - 523

1. భగ్నప్రేమలు - హిస్టీరియా

2. మానసిక వైపరీత్యాలు - సిఫిలిస్

3. సన్నగా, నాజూకుగా ఉంటేనే సెక్సువల్ ఫీలింగ్స్ కలుగుతాయా?

4. ప్రేమ గుడ్డిదా, కామం చెడ్డదా?

5. "లవ్ ఎట్ ఫస్ట్ సైట్"

6. ఆడపిల్లలూ- ఆలోచనలూ

7. సెక్స్‌లో స్త్రీ పురుష మనస్తత్వాలు

8. పడకగదిలో పొరబాటు అభిప్రాయాలు

9. యువతి, యువకుల్లో వ్యభిచార ప్రవృత్తి

10. వేశ్యాలోలుడైన భర్త

11. వివాహిత స్త్రీలలో అక్రమ సంబంధాలు

12. వింత సెక్సు భావాలు - క్రొత్తు అనుభవాలు

13. మనసు విచిత్రమైనదా?

14. సెక్స్‌లో వ్యక్తిగత ఆనందం సమిష్టి ఆనందం

15. భర్తలో కామం తగ్గడానికి భార్య కారణమా?

16. భర్తలో లైంగికవాంఛ తగ్గితే భార్య ఎలా ప్రవర్తించాలి?

17. స్త్రీలో తక్కువ కామం- పురుషునిలో అతిగా కామం ఉంటే కాపురం ఎలా?

18. జడత్వం ఉన్న భార్యతో సంసారం సాధ్యమా?

19. లైంగికాకర్షణలు - లైంగిక అనాచారాలు

20. కళాకారులు - కామం
21. అసూయా - లైంగిక ద్వేషమా?
22. పరాయి వ్యక్తితో సోదర ప్రేమ పెంపొందడానికి లైంగిక స్పందనలే కారణమా?
23. గర్ల్ స్టూడెంట్లుకి తమ మేడమ్స్ అంటే అంత ప్రేమ ఎందుకని?
24. కలహించే భార్యతో కాపురం
25. ప్రౌఢ స్త్రీ అలంకరణలో అంతరార్థం
26. గయ్యాళి భార్యతో కాపురం
27. అనుమానించే భర్తతో కాపురం
28. హోమో సెక్సువల్ భర్తతో కాపురం
29. పశు ప్రవృత్తి మరో రూపం 'శాడిజం'
30. యువకులు జుట్టు పెంచుకోవడంలోని అంతర్యం
31. లొట్టలు వేసిన అమ్మాయితో కలలో ముచ్చట్లు
32. బూతు సాహిత్యం చదివేవారి మనస్తత్వం
33. నిజమైన భగ్నప్రేమికులు ఆత్మహత్య చేసుకుంటాడా?
34. రంధ్రాన్వేషణలో రంకుతనం
35. అనాకారి భర్తకి అందమైన భార్య కావాలా?
36. సెక్స్ స్పెషలిస్టులు - మోసాలు

# జననేంద్రియాల విజ్ఞానము

# సెక్స్ విజ్ఞానము అవసరమా?

బంగారు బొమ్మలాంటి పదేళ్ళ పద్మ వాళ్ళ అమ్మని, "మీనాక్షి పెద్ద మనిషి అయిందని అంటున్నారు. పెద్దమనిషి అవడమంటే ఏమిటమ్మా?" అనీ ఎంతో కుతూహలంతో అడిగింది. "ఛీ, పో నీకెందుకు ఈ కబుర్లన్నీ" అనేసి ఊరుకుందిగాని, పద్మలో కలిగిన జిజ్ఞాసని రూపుమాపలేకపోయింది.

నూనుగు మీసాలు వస్తున్న వల్లభ్‌లో అనుకోకుండా అంగస్తంభనలు కలుగు తున్నాయి. అందమైన అమ్మాయి కనబడగానే ఆమె వైపు చూడటమేకాకుండా గొంతుకలో బొంగురు, పలుకులో ప్రత్యేకమైన కులుకు కనబడుతున్నాయి. అనుకోకుండా అర్ధరాత్రి జరిగిన స్వప్న స్ఖలనము అతన్ని అదరగొట్టింది. అనుకోని ఆ అనుభూతి ఎలా వున్నా, అకస్మాత్తుగా అతనిలో కలిగిన పరిణామం అర్థంకాని పిచ్చివాణ్ని చేసింది. పెద్దవాళ్ళని అడగాలంటే భయం, తన తోటి పిల్లల్ని అడగాలంటే సిగ్గు – ఇలాంటి పరిస్థితిలో వుండగా, శరీరంలో త్వరత్వరగా వచ్చే మార్పులు కలవరపరచాయి.

శోభనం రాత్రి గురించి తీయని కలలుకంటూ కమల ప్రక్కకు చేరిన కమలాకరరావుకి అంగప్రవేశం దుర్లభమై, తొలి ప్రయత్నం విఫలమవడంతో తాను రతికి అసమర్ధుడినేమో నన్న అనుమానం కలిగింది. తీయని ఊహలన్నీ కలలుగానే కరిగిపోయాయి. తన రతి సామర్థ్యం గురించి అనుమానం కలిగిన ఫలితంగా అంగస్తంభన వైఫల్యమే ఎదురయ్యింది.

పదిమంది పిల్లల్ని కన్న పర్వతాలమ్మకి ఇంతవరకు రతిలో సుఖప్రాప్తి అంటే ఏమిటో తెలియదు. అలాగే ఆమె భర్తకు వీర్యస్ఖలనంతో తీయని అనుభూతి పొంది రతి ముగించడం తప్ప రతిలో భార్యని ఎలా ప్రేరేపించి తృప్తి కలిగించాలో తెలియదు. ఇలాగే పదిమంది పిల్లల్ని విసుగు విరామం లేకుండా కనేసి 45 సంవత్సరాల జీవితం గడిపేసిన పర్వతాలమ్మ కు ఇప్పుడెందుకో ఎక్కువ విసుగు, కోపం వస్తున్నాయి. ఒంట్లోనుంచి తెలియకుండా వేడి వేడి పొగలు రావడం, గుండె దడ, ఆయాసం, అంతకంటే ఏ జబ్బే లేకుండా అన్నీ తనకున్నట్లే అనిపించడంతో ఆందోళన ప్రారంభమైనది. ఇన్నేళ్ళు దాంపత్య జీవితం గడిపిన తనలో ఈ శారీరక, మానసిక మార్పు ఏమిటో అర్థం కాకుండా వుంది.

ఆనందరావుకు అనుకోకుండా హస్తప్రయోగం అలవాటు అయింది. ఇంతవరకూ అంతా మామూలుగానే వుంది. కానీ హస్త ప్రయోగం వల్ల నపుంసకత్వం ప్రాప్తిస్తుందనీ, దాంపత్య జీవితానికి పనికి రాకుండా అయిపోతారని ఎక్కడో ఓ చెత్త సెక్స్ పత్రికలో చదివి అర్థంలేని ఆలోచనలతో సతమతమయిపోయాడు. దానికితోడు "సెక్స్ స్పెషలిస్ట్" అని చెప్పుకునే నకిలీ డాక్టర్ మాటలతో మరింత బెదిరిపోయాడు. ఇలాంటి అయోమయ స్థితిలో ఉండగా అతని అమ్మానాన్నలు ఓ అమ్మాయితో మూడు ముళ్ళు వేయించి వారి బాధ్యత తీర్చుకున్నారు. హస్తప్రయోగం వల్ల అసమర్థుడనయిపోయానని భావించిన ఆనందరావు మొదటి రాత్రే భార్య కాళ్ళమీద పడిపోయి తన తప్పు క్షమించమని, మరొకరిని వివాహము చేసుకోమని ప్రాథేయపడ్డాడు.

ఇలాంటి సంఘటనలు కోకొల్లలు. ఇవన్నీ సరైన సెక్స్ విజ్ఞానము లేనందువల్లనే జరుగుతున్నాయి. ప్రతివ్యక్తికి జీవితంలో రెండు ముఖ్యమైనవి కావాలి. ఒకటి ఆహారము, రెండు సెక్స్. ఈ సెక్స్‌కు సంబంధించిన దానిని గుప్తంగా ఉంచబట్టి ఎన్నో ఆనందమయ జీవితాలు దుఃఖమయమవుతున్నాయి. యుక్తవయస్సు వచ్చేటప్పటికి స్త్రీ పురుషులిద్దరిలో ఎన్నో శారీరక, మానసిక మార్పులు కనపడతాయి. ఈ శారీరక, మానసిక మార్పుల గురించి సరిగ్గా విప్పి చెప్పేవాళ్ళు లేకపోయినా, సరైన అవగాహన కలిగించే విజ్ఞానం అందుబాటులో లేకపోయినా అనేక అపోహలు, అనర్థాలు జరుగుతాయి. సరైన సెక్స్ విజ్ఞానం లేనందువల్లనే శరీరంలో కలిగే అనేక మార్పుల గురించి ఆందోళన, హస్త ప్రయోగం, స్వప్న స్ఖలనాలు, శీఘ్రస్ఖలనం, అంగ పరిమాణం, వీర్యం పలచన, మూత్రంలో వీర్యం మొదలయిన వాటిని గురించి ఎన్నో అపోహలు ప్రచారంలో వున్నాయి. ఈ అపోహలకు తగ్గట్టు "సెక్స్ స్పెషలిస్టుల"మని చెప్పుకుని ప్రచారం చేసుకునే వాళ్ళ వలన ఎంతోమంది మోసపోతున్నారు.

## సెక్స్ విజ్ఞానం అంటే ఏమిటి?

బాల్యావస్థ నుంచి వృద్ధాప్యం వరకు సెక్స్‌కు సంబంధం కలిగిన శారీరక, మానసిక మార్పులను గురించి చర్చించడమేకాకుండా దాంపత్య జీవితానికి సంబంధించిన వివిధ విషయాలను కూలంకషంగా సశాస్త్రీయంగా చర్చించడమే సెక్స్ విజ్ఞానానికి సంబంధించిన ముఖ్యవిషయం. అనాదిగా సెక్స్ గురించి వున్న అపోహలని, అవకతవక అభిప్రాయాలని సశాస్త్రీయంగా తప్పు అని ఋజువుచేసి సరైన విజ్ఞానాన్ని కలిగించడం కూడా నేడు సెక్స్ విజ్ఞానంలో ముఖ్య భాగంగా భావించబడుతోంది.

సెక్స్ విజ్ఞానాన్ని రెండు భాగాలుగా విభజించవచ్చు.

ఒకటి సెక్సకు సంబంధించిన వివరాలను తెలిపేది. ఇందులో స్త్రీ పురుష మర్మావయవాలు – వాటి ప్రత్యేకత, కామము – కామగ్రంథులు, వీర్యము – ఉత్పత్తి, స్వప్న స్ఖలనాలు, హస్తప్రయోగము, శీఘ్రస్ఖలనము, అంగ పరిమాణము వాటి గురించి అపోహలు, అంగస్తంభన వైఫల్యాలు – మానసిక స్థితిగతులు, సుఖవ్యాధులు – వాటి గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు, స్త్రీలలో రతి ఎడల వైముఖ్యం, రతిలో పరాకాష్ట – సుఖప్రాప్తి, పిండోత్పత్తి, పిండము పెరుగుదల, స్త్రీ పురుషుల్లో వంధ్యత్వము, రజస్వల – బహిష్టు, గర్భస్రావాలు, కుటుంబ నియంత్రణ పద్ధతులు మొదలయినవి.

రెండు సెక్స్ విజ్ఞానానికి శారీరక మానసిక శాస్త్రాలతోనే కాకుండా సామాజిక శాస్త్రముతో కూడా ఎంతో అనుబంధము వుంది. అందుకని ఇందులో స్త్రీ – పురుషులకి సంబంధించిన సమాజ నీతి, సాంఘిక బాధ్యతలు, వివాహాలు – విడాకులు, స్త్రీ స్వాతంత్ర్యం, వివాహానికి పూర్వం యువతీ యువకుల సంబంధాలు, బహుభార్యత్వం, మేనరికాలు, ఆదర్శ కుటంబము, ఆదర్శ దాంపత్యము, వివిధ దేశాల్లో సెక్స్ విజ్ఞానము గురించి జరుగుచున్న కృషి మొదలయినవి.

## సెక్స్ విజ్ఞానం నేర్పకుండా రాదా!

చిన్న వయస్సులోనే సెక్సకి సంబంధించిన ఊహలు, భావాలు ప్రారంభమవుతాయని శాస్త్రీయ పరిశోధనలవల్ల వెల్లడయింది. పెద్దలు సరైన సెక్స్ విజ్ఞానము అందివ్వకపోయినా, పిల్లలు మాత్రము తమకుండే కుతూహలముతో తమచుట్టూ ఉండే పశుపక్ష్యాదులు, మనుషుల ప్రవర్తన, సినిమాలు, పుస్తకాల ద్వారా సెక్స్ గురించి తెలుసుకోవడానికి ప్రయత్నిస్తారు. వారు వారికుండే అవగాహనా సామర్థ్యము బట్టి కొన్ని అభిప్రాయాలు ఏర్పరచుకుంటారు. ఇటువంటి సెక్స్ విజ్ఞానము అసంపూర్ణమయినదీ, అసంబద్ధమయిన అపోహలతో కూడుకున్నట్టిదీనూ. అదే తరువాత వాళ్ళకి ముప్పు తెచ్చిపెడుతుంది. అందుకనే చిన్నప్పట్నించీ దశల వారీగా సెక్సకు సంబంధించిన విజ్ఞానాన్ని వారికి అందివ్వడం మంచిది.

మనదేశంలో సెక్స్ అంటేనే తప్పుగా భావించబట్టి సెక్స్ విజ్ఞానము నేర్పడానికి ఎవ్వరికీ ఆసక్తిలేదు, ధైర్యమూ లేదు. దీనివల్ల నిజాలకంటే అపోహలు బహుళ ప్రచారంలో వున్నాయి. దీనికి తోడు చెత్త సెక్స్ సాహిత్యాన్ని "సెక్స్ స్పెషలిస్టు" అనబడే నకిలీ డాక్టర్లు అపోహలని మరింత ఎక్కువ చేసి తమ లాభం కోసం యువతీ యువకుల జీవితాలని నాశనం చేస్తున్నారు. అందుకని అందమైన దాంపత్య జీవితానికి సరైన సెక్స్ విజ్ఞానం అవసరం ఎంతైనా వుంది.

# జననేంద్రియాలు

## స్త్రీ జననేంద్రియాల్లోని రహస్యం

యవ్వనం తొంగి చూస్తున్న వనజలో అంతులేని తీయని కోర్కెలు కలుగుతున్నాయి. దాంపత్య జీవితం గురించి మధురమైన కలలు కననారంభించింది. దానికి తగిన విధంగానే తాను కోరి వలచిన మధుమూర్తితోనే మూడుముళ్ళు పడిపోయాయి. తొలి రేయి గురించి తీయని కలలు కన్న వనజకి మొదటి రాత్రిలో మధురానుభూతికి బదులు మనస్సు భయంతో కంపించిపోయింది. దానికి కారణము మధురంగా వుంటుందనుకున్న మొదటి సంయోగంలో మర్మావయం దగ్గర రక్తం చింది బాధాకరంగా వుండటమే. దీనితో భర్త అంటే భయం, రతి అంటే విరక్తి కలిగాయి. మొదటి సంయోగంలో బాధ కలగడానికి, రక్తం చిందటానికి కన్నె పొర చిరగటం, యోని మార్గములోని కండరాలు బిగుతుగా వుండటమే కారణం. ఈ విషయాల గురించి, ఇతర జననేంద్రియాల భాగాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

స్త్రీ జననేంద్రియాలని రెండు భాగాలుగా విభజించవచ్చు.

1) బాహ్య జననేంద్రియాలు 2) అంతర్ జననేంద్రియాలు.

బాహ్య జననేంద్రియాలను సరిగ్గా గుర్తించడం ఎలా?

స్త్రీ వెల్లకిలా పడుకుని తన రెండు తొడలని ఎడముగా పెట్టి వుంచినట్లయితే జననేంద్రియాల బాహ్య స్వరూపం కనబడుతుంది. ఈ బాహ్య స్వరూపాన్నే యోని అంటారు. యుక్త వయస్సు వచ్చిన స్త్రీకి ఈ యోనికి చుట్టూతా వెంట్రుకలు కూడా వుంటాయి. పెదవులను విప్పకుండా నోటి లోపల భాగాలని ఎలా చూడలేమో అలాగే యోనిలోని భాగాలని చూడటానికి బాహ్యాధరాలని (లేబియామజోరా) వేళ్ళతో పక్కకు వత్తిగించకుండా చూడలేము.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sex+Science**

* * *